

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



బ్యాంక్ ఎఫ్‌డీ కంటే పోస్టాఫీస్ స్కీమ్‌లోనే అధిక ఆదాయం.. నెలకు ఎంత తేడా అంటే?

సంపుటి:-01, సంచిక:-141, ఆదివారం 18-10-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

పాకిస్థాన్‌లో క్రైస్తవుడికి మరణశిక్ష ఖరారు.. సుప్రీంకోర్టు తీర్పుపై తీవ్ర విమర్శలు



- దైవదూషణ కేసులో క్రైస్తవుడి మరణశిక్షను సమర్థించిన పాక్ సుప్రీంకోర్టు
- అదే కేసులో నిందితుడి సోదరుడికి కోర్టు నుంచి విముక్తి
- ఒకే సాక్ష్యం ఇద్దరికీ భిన్నంగా ఎలా వర్తిస్తుందని ప్రశ్నిస్తున్న న్యాయవాదులు
- పాక్‌లో మైనారిటీలపై హింస పెరిగిందన్న మానవ హక్కుల కమిషన్ నివేదిక
- హిందూ, క్రైస్తవ బాలికల కిడ్నాప్‌లు, బలవంతపు వివాహాలపై తీవ్ర ఆందోళన

పాకిస్థాన్‌లో దైవదూషణ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక క్రైస్తవ వ్యక్తికి విధించిన మరణశిక్షను ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం - మిగతా 2 లో

పుతిన్‌పై తిరుగుబాటు: సొంత సైన్యంపైనే దాడి చేయించిన రష్యా అధికారి!

- రష్యా సైన్యంలో పనిచేస్తూ ఉక్రెయిన్‌కు రహస్య సమాచారం
- 300 మందికి పైగా రష్యన్ సైనికుల మృతికి కారణమైన అధికారి
- యుద్ధరంగం నుంచి తప్పించుకుని ఉక్రెయిన్ పక్షాన చేరిక
- పుతిన్ పాలనకు వ్యతిరేకంగానే ఈ పని చేశానంటున్న లెఫ్టినెంట్
- వాల్ స్ట్రీట్ జర్నల్ వెలుగులోకి తెచ్చిన సంచలన కథనం



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఒక సంచలన ఉదంతం వెలుగులోకి వచ్చింది. రష్యా సైన్యంలో లెఫ్టినెంట్‌గా పనిచేస్తున్న 26 ఏళ్ల అధికారి, పుతిన్ ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకతతో తన మాతృదేశానికే వెన్నుపోటు పొడిచారు. ఉక్రెయిన్ నిఘా వర్గాలకు రహస్యంగా సైనిక సమాచారం అందించి, - మిగతా 2 లో

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం



- ఖైరతాబాద్ ఉపఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందన్న కవిత
- రేవంత్ పాలన పక్కన పెట్టేశారని విమర్శ
- రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటామని వెల్లడి

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై - మిగతా 2 లో

రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం



- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు - మిగతా 2 లో

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ

- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం



తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం



- చర్చలు చివరి దశలో ఉన్నాయన్న నిర్మల!
- వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల
- ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి
- ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం
- బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ సమావేశాల్లో వ్యాఖ్యలు

భారత్-అమెరికా మధ్యఎంతోకాలంగా - మిగతా 2 లో

జైశంకర్‌పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం



- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై రాహుల్ గాంధీ విమర్శలు
- విదేశాంగ మంత్రి జైశంకర్‌ను 'రూబియో సిబ్బంది' అంటూ పరోక్షంగా వ్యాఖ్యలు
- విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉన్నారంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ - మిగతా 2 లో

హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వర్ష సూచన



- ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలో వర్ష సూచన
- హైదరాబాద్, వరంగల్ సహా 9 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం
- ఆంధ్రప్రదేశ్‌లోనూ పలుచోట్ల జల్లులు పడతాయని అంచనా
- వారంగా కొనసాగుతున్న ఎండ వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం

గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో - మిగతా 2 లో

జెలెన్‌స్కీ సరైన వ్యక్తి కాదు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై ట్రంప్ తీవ్ర విమర్శలు


- పుతిన్‌తో కంటే జెలెన్‌స్కీతో వ్యవహరించడమే కష్టమన్న ట్రంప్
- ఉక్రెయిన్ ప్రజలు మరో వ్యక్తిని ఎన్నుకుంటే మంచిదని సూచన

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జెలెన్‌స్కీ అమెరికాతో వ్యవహరించడానికి సరైన వ్యక్తి కాదని, రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అతనితో చర్చలు జరపడమే కష్టంగా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. - మిగతా 2 లో

భూమాతకు జ్వరం!..

ప్రమాదకర స్థాయికి ఏడు కీలక సూచికలు

- గత 20 లక్షల సంవత్సరాలలో లేనంతగా కార్బన్ డయాక్సైడ్ స్థాయిలు
- భూతాపం రేటు రెట్టింపునకు పైగా పెరిగిందని వెల్లడించిన నివేదిక
- మార్పు భవిష్యత్తు హెచ్చరిక కాదని, ప్రస్తుత నిర్ధారణ అన్న శాస్త్రవేత్తలు
- బ్రెజిల్ అమెజాన్‌లో అటవీ నిర్మూలన తగ్గడం సానుకూల పరిణామమని వెల్లడి



భూమి ఆరోగ్యం ప్రమాదకర స్థాయిలో ఉందని, దాని ప్రాణాధార సూచికల్లో ఏడు రికార్డు స్థాయికి చేరాయని శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలోని ఓరెగాన్ స్టేట్ యూనివర్సిటీ

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ

మొదటిపేజీ తరువాయి - ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం

మొదటిపేజీ తరువాయి - స్పందించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని, బలమైన అభ్యర్థిని నిలబెడతామని ఆమె ప్రకటించారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉండి క్షేత్రస్థాయిలో పోరాడతామని కవిత స్పష్టం చేశారు. నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పనులను వెంటనే పునరుద్ధరించి పూర్తి చేయాలని కోరారు. పారదర్శకత కోసం ఇకపై అన్ని ఎన్నికలను ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్లోబల్ సమ్మిట్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు.

రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం

మొదటిపేజీ తరువాయి - చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వర్ష సూచన..ఐఎండీ ప్రకటన

మొదటిపేజీ తరువాయి - దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పలు జిల్లాల్లో అక్కడక్కడా చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నేటి నుంచే వర్షాలు ప్రారంభమవుతాయని వాతావరణ శాఖ తెలపడంతో.. తీవ్రమైన ఉక్కపోత, వడగాడ్పులతో సతమతమవుతున్న ప్రజలకు ఇది పెద్ద ఊరట. రుతుపవనాల రాకతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడనుంది.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి - పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

జెలెన్‌స్కీ సరైన వ్యక్తి కాదు: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



మొదటిపేజీ తరువాయి - ఉక్రెయిన్ ప్రజలు మరో నాయకుడిని ఎన్నుకుంటే మంచిదని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ మళ్లీ దాడులు ప్రారంభించడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులను అవమానకరంగా ఆయన అభివర్ణించారు. శాంతి కావాలని పైకి చెబుతూనే, జెలెన్‌స్కీ యుద్ధాన్ని కొనసాగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రపంచానికి ఇంధనం అవసరమైన తరుణంలో రిఫైనరీలపై దాడులు చేయడం సరికాదన్నారు. కొన్ని రోజుల క్రితం ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించిన 'ఇంధన కాల్పుల విరమణ' ఒప్పందాన్ని రష్యా గౌరవించలేదని ఉక్రెయిన్ ఆరోపించింది. విరామ సమయంలోనూ రష్యా తమ ఇంధన వ్యవస్థలపై దాడులు కొనసాగించిందని, అందుకే తాము తిరిగి దాడులు ప్రారంభించాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. దాడులపై ఉన్న ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు ఆయన తేల్చిచెప్పారు. ఈ పరిణామాల నడుమ, ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని రియాజాన్ ప్రాంతంలో ఉన్న ఆయిల్ రిఫైనరీపై దాడి చేయగా, భారీగా మంటలు చెలరేగాయి. మరోవైపు, మధ్య ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన డ్రోన్ దాడుల్లో ముగ్గురు పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ తారస్థాయికి చేరాయి.

పాకిస్థాన్‌లో క్రైస్తవుడికి మరణ శిక్ష ఖరారు.. సుప్రీంకోర్టు తీర్పుపై తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి - సమర్థించింది. మహమ్మద్ ప్రవక్తను కించపరిచే విధంగా వెబ్‌సైట్‌లో వ్యాఖ్యలు పోస్ట్ చేశారనే అభియోగాలపై ఖైజర్ అయూబ్‌కు విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు ఖరారు చేసింది. అయితే, ఇదే కేసులో నిందితుడిగా ఉన్న అతని సోదరుడు 46 ఏళ్ల అమూన్‌ను కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఒకే సాక్ష్యాధారాల ప్రతిపాదికన విచారించిన కేసులో ఇద్దరు సోదరులకు భిన్నమైన తీర్పులు వెలువడటంపై బాధితుల తరఫు న్యాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వారు అత్యంత వినాశకరమైనదిగా అభివర్ణించారు. ఖైజర్, అమూన్ సోదరులపై 2018లో దైవదూషణ చట్టం కింద కేసు నమోదైంది, అప్పట్లోనే వారికి మరణశిక్ష విధించారు. దీనిని సవాలు చేస్తూ వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఒక సోదరుడిపై సాక్ష్యాధారాలు సరిపోవని భావించినప్పుడు, అవే ఆధారాలతో మరొకరికి మరణశిక్షను ఎలా ఖరారు చేస్తారని సెంటర్ ఫర్ లీగల్ ఎయిడ్, అసిస్టెన్స్ అండ్ సెటిల్‌మెంట్ (సీఎల్ఏఏఎస్) డైరెక్టర్ నాసిర్ సయీద్ ప్రశ్నించారు. తాను 2009లోనే తన వెబ్‌సైట్‌ను నిలిపివేశానని, అయితే తన



ముస్లిం స్నేహితుడు ఒకరు దానిని పునరుద్ధరించి, కాపీరైట్ వివరాలలో తన పేరును అలాగే ఉంచారని ఖైజర్ తన వాదనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఖైజర్ ప్రాణాలను రక్షించాలని, దైవదూషణ చట్టాల దుర్వినియోగాన్ని కట్టడి చేయాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ తీర్పు పాకిస్థాన్‌లో మతపరమైన మైనారిటీల రక్షణపై నెలకొన్న ఆందోళనలను మరోసారి తెరపైకి తెచ్చింది. పాకిస్థాన్ మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సీపీ) విడుదల చేసిన 'సాంక్చురీ డినైడ్: 2025/26లో మత స్వేచ్ఛ' నివేదిక ప్రకారం, దేశంలోని మైనారిటీలు వ్యవస్థీకృత హింసను, వివక్షను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హిందూ, క్రైస్తవ వర్గాలకు చెందిన బాలికల అపహరణ, బలవంతపు మతమార్పిడులు, వివాహాలు, దైవదూషణ చట్టాల దుర్వినియోగం, ఉగ్రవాద దాడులు వంటివి నిరంతరం కొనసాగుతున్నాయని 'బర్నబాస్ ఎయిడ్' నివేదిక హెచ్చరించింది. సింధ్ ప్రావిన్స్‌కు చెందిన హిందూ హక్కుల కార్యకర్త ఫకీర్ శివ కచ్చి అందించిన గణాంకాలను హెచ్ఆర్‌సీపీ ఈ సందర్భంగా ఉటంకించింది. 2025లో 36 మంది, 2026 ప్రథమార్థంలో 32 మంది హిందూ బాలికలు అపహరణకు గురయ్యారని ఆ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇవి కేవలం వెలుగులోకి వచ్చిన కేసులు మాత్రమేనని, వాస్తవంగా ఇలాంటి ఘటనలో ఇంకా ఎన్నో ఉండవచ్చని కచ్చి పేర్కొన్నట్లు నివేదిక వివరించింది. కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికే పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు చేపట్టాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు అహ్మదీయ వర్గంపై దాడులు, సామాజికంగా వారిని వెలివేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు.

జైశంకర్‌పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

మొదటిపేజీ తరువాయి - అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనకు ముందే రాజకీయ వివాదం నెలకొంది. ఈ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. విదేశాంగ మంత్రిని ఉద్దేశించి ఆయన పరోక్షంగా 'రూబియో సిబ్బంది' అని సంబోధించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అసలేం జరిగింది?

వచ్చే వారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ యూనిట్‌ను సందర్శించనున్నారు. అనంతరం ముంబైలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. ఈ భేటీలలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రూబియో తన సిబ్బందిని ముంబైకి రమ్మని ఆదేశించారు. మోదీ గారూ... విదేశాంగ మంత్రిత్వ శాఖలో మీ అధికారులు ఏం జరుగుతుందో తెలియక గందరగోళంలో ఉన్నారు. వారికి మీరైనా వివరించండి...! లేదా నన్ను చెప్పమంటారా...!" అని తన పోస్టులో పేర్కొన్నారు.

వివాదాస్పదమైన వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ తన పోస్టులో ఎక్కడా జైశంకర్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, "రూబియో తన సిబ్బందిని రమ్మన్నారు" అని అనడం ద్వారా పరోక్షంగా విదేశాంగ మంత్రిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక దేశ విదేశాంగ మంత్రిని, మరో దేశ విదేశాంగ మంత్రికి చెందిన 'సిబ్బంది' (ఝుటట) గా అభివర్ణించడం అనుచితమని, ఇది దౌత్యపరమైన హోదాను కించపరచడమేనని విమర్శలు వస్తున్నాయి. విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉన్నారని పేర్కొనడం ద్వారా ప్రభుత్వ సమన్వయ లోపాన్ని ఎత్తిచూపే ప్రయత్నం చేశారని వారు అభిప్రాయపడుతున్నారు. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రాంతీయ అభివృద్ధిలో పరస్పర సహకారం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు రూబియో, జైశంకర్ మధ్య సమావేశం జరిగే అవకాశం ఉంది. ఇంతటి కీలకమైన పర్యటనకు ముందు రాహుల్ చేసిన వ్యాఖ్యలు అనవసర వివాదానికి దారితీశాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతల నుంచి కూడా తీవ్ర ప్రతిస్పందన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

పుతిన్‌పై తిరుగుబాటు: సొంత సైన్యంపైనే దాడి చేయించిన రష్యా అధికారి!

మొదటిపేజీ తరువాయి - సుమారు 300 మందికి పైగా రష్యన్ సైనికుల మరణానికి కారణమయ్యారు. అనంతరం యుద్ధరంగం నుంచి చాకచక్యంగా తప్పించుకుని, ప్రస్తుతం ఉక్రెయిన్ పక్షాన రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్ ఈ మేరకు ఒక కథనాన్ని ప్రచురించింది. వివరాల్లోకి వెళితే, లెఫ్టినెంట్ లెవ్ స్టూప్నికోవ్ రష్యా సైన్యంలో చీఫ్ సిగ్నల్స్ ఆఫీసర్‌గా సేవలందించేవారు. డాన్‌బాస్ ప్రాంతంలోని కీలకమైన వుహ్లేదర్‌ను స్వాధీనం చేసుకోవాల్సిన బెటాలియన్‌లో ఆయన పనిచేసేవారు. ఈ హోదాలో ఆయనకు సైనికుల కదలికలు, యుద్ధ వ్యూహాలు, డ్రోన్ల ఫీడ్స్, నిఘా కెమెరాల సమాచారం వంటి కీలక వివరాలన్నీ తెలిసేవి. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని తీవ్రంగా వ్యతిరేకించిన స్టూప్నికోవ్, ఆ సమాచారాన్ని రహస్యంగా ఉక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్‌కు చేరవేశారు. ఒకరోజు ఉదయం కడుపునొప్పిగా ఉందని నటిస్తూ తన సహచర సైనికుల నుంచి ఆయన దూరంగా వెళ్లారు. కొద్దిసేపటికే ఆయన పంపిన కోఆర్డినేట్ల ఆధారంగా ఉక్రెయిన్ క్షిపణి దాడులకు దిగింది. ఈ దాడిలో కల్నల్ గుసెయిన్ ముసయేవ్‌తో సహా 68 మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 60 మంది గాయపడ్డారు. దాడి అనంతరం ఉక్రెయిన్ ప్రతినిధి నుంచి "పేలుళ్లు జరిగాయా? ఫోటో పంపు" అని సందేశం రాగా, "ఇక్కడ కేవలం మాంసం ముద్దలు మాత్రమే మిగిలాయి" అని ఆయన బదులిచ్చారు.

తల్లి సహాయంతో పలాయనం

పుతిన్ పాలనను వ్యతిరేకించే స్టూప్నికోవ్ తల్లి టటియానా యాంట్సెన్, తన కుమారుడు ఉక్రెయిన్‌కు సహకరించేలా మార్గం సుగమం చేశారు. ఆమె ఉక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్‌తో సంబంధాలున్న దిమిత్రో కార్పెంకో అనే వ్యక్తిని సంప్రదించారు. అతని సహకారంతో స్టూప్నికోవ్ తప్పించుకునేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారు. 2024 జూలైలో ఒక రాత్రి వేళ తన యూనిట్ నుంచి తప్పించుకున్న స్టూప్నికోవ్, ముందస్తు ప్రణాళిక ప్రకారం ఉక్రెయిన్ స్థావరాల వైపు పయనించారు. "పీనట్ షాప్" అనే పాస్‌కోడ్ చెప్పి ఉక్రెయిన్ సైనికుల అదుపులోకి వెళ్లారు.

దేశద్రోహం కాదు.. రాజ్యాంగ పరిరక్షణే

ప్రస్తుతం ఆయన రష్యన్ వాలంటీర్ కార్ప్స్ (=ఎఙ) అనే విభాగంలో కమ్యూనికేషన్స్ నిపుణుడిగా పనిచేస్తున్నాడు. రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్న రష్యన్లతోనే ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. తాను దేశద్రోహానికి పాల్పడలేదని, పుతిన్ పాలన రష్యా స్వేచ్ఛ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసిందని స్టూప్నికోవ్ పేర్కొన్నాడు. "నేను స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, రాజ్యాంగ బద్ధమైన క్రమాన్ని కాపాడతానని ప్రమాణం చేశాను. కానీ పుతిన్ వాటన్నింటినీ నాశనం చేశారు. అందుకే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను" అని తన చర్యను సమర్థించుకున్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో భార్య ఆయనను విడిచిపెట్టగా, ఆయన తల్లి, సోదరి కూడా రష్యాను విడిచి పారిపోవాల్సి వచ్చింది.

భూమాతకు జ్వరం!.. ప్రమాదకర స్థాయికి ఏడు కీలక సూచికలు

మొదటిపేజీ తరువాయి - నేతృత్వంలోని అంతర్జాతీయ నిపుణుల బృందం రూపొందించిన '2026 స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ రిపోర్ట్' ఈ చేదు నిజాలను వెలుగులోకి తెచ్చింది. ప్రతిష్ఠాత్మక 'బయోసైన్స్' జర్నల్‌లో ఈ నివేదిక ప్రచురితమైంది. మానవ శరీరంలోని రక్తపోటు, నాడీ చలనం వంటి 16 ప్రాణాధారాలను పరీక్షించినట్లే, భూమి ఆరోగ్యానికి సంబంధించిన కీలక సూచికలను (వైటల్ సైన్స్) శాస్త్రవేత్తలు విశ్లేషించారు. వీటిలో ఏడు సూచికలు మునుపెన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయని, మిగిలినవి కూడా ప్రతికూల దిశలో పయనిస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది.

నివేదికలోని కీలక అంశాలు

2026 మే నాటికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ (జూ2) స్థాయి 428 పార్ట్స్ పర్ మిలియన్ (జూజూఎ)కు చేరింది. ఇది పారిశ్రామిక విప్లవానికి ముందు నాటి స్థాయుల కంటే 50 శాతం అధికం కాగా, గత 20 లక్షల సంవత్సరాలలో ఇదే అత్యధికం. కార్బన్ డయాక్సైడ్ కంటే 28-36 రెట్లు ఎక్కువ వేడిని బంధించే మీథేన్ (జఒ4), 265-298 రెట్లు శక్తివంతమైన నైట్రస్ ఆక్సైడ్ (చీ2ూ) కూడా రికార్డు స్థాయిలకు చేరుకున్నాయి. ఇంధన సంబంధిత కార్బన్ ఉద్గారాలు తొలిసారిగా 41 గిగాటన్నులను దాటాయి.


వీటితో పాటు సముద్ర మట్టాలు, సముద్ర గర్భంలోని ఉష్ణోగ్రతలు, కరిగిపోతున్న గ్లేసియర్లు, గ్రీన్‌లాండ్ మంచు ఫలకం ద్రవ్యరాశి వంటివి కూడా ఆందోళనకర రీతిలో రికార్డులు సృష్టిస్తున్నాయి. సముద్రాలు అపూర్వమైన స్థాయిలో వేడిని గ్రహించడం వల్ల ఉపరితల జలాలు వేడెక్కి 'సూపర్ ఎల్ నినో' వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

భూతాపం రేటు కూడా వేగవంతమవుతోంది. 1970-2010 మధ్య దశాబ్దానికి 0.19ళీ సెంటీగ్రేడ్‌గా ఉన్న పెరుగుదల, ఇటీవలి కాలంలో 0.36ళీ సెంటీగ్రేడ్‌కు పెరిగింది. ఈ నేపథ్యంలో 2026 సంవత్సరం చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఆశాకిరణాలు.. హెచ్చరికలు

ఈ ఆందోళనకర పరిస్థితుల మధ్య కొన్ని ఆశాజనక పరిణామాలు కూడా ఉన్నాయి. బ్రెజిల్ అమెజాన్‌లో అటవీ నిర్మూలన వరుసగా నాలుగో ఏడాది తగ్గడం, సౌర, పవన విద్యుత్ వినియోగం 18 శాతం పెరగడం వంటివి సానుకూల అంశాలు. అయినప్పటికీ, 'యథాతథ వ్యాపార' ధోరణిని వీడి, తక్షణమే చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. "వేగవంతమైన అస్థిరత అనేది ఇక భవిష్యత్తు హెచ్చరిక కాదు, అది ప్రస్తుత నిర్ధారణ" అని నివేదిక సహ-రచయిత విలియం రిపుల్ వ్యాఖ్యానించారు. ఈ మార్పులు భూమిని కోలుకోలేని 'టిప్పింగ్ పాయింట్ల' వైపు నెడుతున్నాయని నివేదిక హెచ్చరించింది.

నైజీరియాలో ఐఎస్ ఉగ్రవాదుల బీభత్సం



మొదటిపేజీ తరువాయి - నైజీరియాలో ఉగ్రవాదులు మరోసారి పెను విధ్వంసం సృష్టించారు. ఈశాన్య నైజీరియాలోని బోర్నో రాష్ట్రంలో ఉన్న ఓ సైనిక స్థావరంపై ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ ఉగ్రవాదులు మంగళవారం రాత్రి భీకర దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 15 మంది సైనికులు, ఐదుగురు పౌర సేన సభ్యులు (యాంటీ-జిహాదిస్ట్ మిలీషియా) మరణించినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. లేక్ చాద్ ప్రాంతంలోని మైరారీ గ్రామంలో ఉన్న ఈ సైనిక స్థావరాన్ని ఉగ్రవాదులు పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆయుధాలను దోచుకుని, స్థావరంలో ఉన్న వాహనాలతో సహా అన్నింటికీ నిప్పుపెట్టి బేస్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ దాడి నుంచి ప్రాణాలతో బయటపడిన సైనికులు సమీపంలోని మోంగునో పట్టణానికి చేరుకున్నారు. మరికొందరు సైనికుల ఆచూకీ గల్లంతవగా, వారిని ఉగ్రవాదులు బంధించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, రాత్రి 10 గంటల ప్రాంతంలో మొదలైన ఈ దాడి ఉదయం వరకు కొనసాగింది. ఉగ్రవాదులు సైనికులను తరిమికొట్టి, స్థావరంలోని విలువైన వస్తువులన్నింటినీ దోచుకుని, మిగిలిన వాటిని తగలబెట్టారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పొరుగున ఉన్న గుడుంబాలి ప్రాంతం నుంచి ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా నైజీరియాలో ఉగ్రవాద హింస విపరీతంగా పెరిగింది. బోకో హరామ్, దాని నుంచి విడిపోయిన ఐఎస్ డబ్ల్యూఏపీ వంటి ఉగ్రవాద సంస్థలు దాడులకు తెగబడుతున్నాయి. 17 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ హింసలో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 20 లక్షల మంది నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. గత మూడు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత తీవ్రమైన హింసాత్మక పరిస్థితులు ప్రస్తుతం నైజీరియాలో నెలకొన్నాయని ఏసీఎల్ఈడీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

అలాంటి వాళ్లను కాల్చి చంపాలి.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి - సైనిక చర్య సమయాన్ని మార్చాల్సి వచ్చిందని వెల్లడించారు. ఇలాంటి వారికి జీవితాంతం జైలు శిక్ష విధించాలని కూడా వ్యాఖ్యానించారు. అరిజోనా రాష్ట్రంలోని బుల్‌హెడ్ సిటీలో ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ముందు అమెరికా బాంబర్లు బయలుదేరే, చేరుకునే సమయాలు మీడియాకు చేరాయని ఆరోపించారు. ఈ వివరాలు న్యూయార్క్ టైమ్స్, సీఎన్ఎన్‌లో వచ్చినట్లు పేర్కొన్నారు.

దాడి సమయం మార్చాల్సి వచ్చింది!

మిస్సోరీ నుంచి బీ-2 స్టెల్త్ బాంబర్లు బయలుదేరే సమయం బయటకు పొక్కడంతో ఆపరేషన్ ప్రమాదంలో పడిందని ట్రంప్ చెప్పారు. ఈ విషయంపై సీనియర్ సైనికాధికారులతో చర్చించినట్లు తెలిపారు. జనరల్ రజిన్ కేన్‌తో మాట్లాడిన తర్వాత దాడిని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. అప్పటికే దాడికి సిద్ధమైన పైలట్లు ఈ నిర్ణయంతో నిరాశకు గురయ్యారని చెప్పారు.

రెండు రోజుల తర్వాత దాడి

తొలుత అనుకున్న దాడిని రెండు రోజుల తర్వాత నిర్వహించినట్లు ట్రంప్ తెలిపారు. మొదట లీకైన సమయానికే బాంబర్లను పంపామని, దీంతో ఇరాన్ సైన్యాన్ని ఆశ్చర్యానికి గురిచేయగలిగామని పేర్కొన్నారు. అమెరికా సైనిక చర్యను ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా అభివర్ణించారు.

అయితే, లీకేజీకి పాల్పడిన వ్యక్తి ఎవరనే విషయాన్ని ట్రంప్ వెల్లడించలేదు. ఆరోపణలకు మద్దతుగా ఆధారాలు చూపలేదు. ఈ వ్యవహారంలో విచారణ ద్వారా ఎవరినైనా గుర్తించారా? అన్నదానిపైనా స్పష్టత ఇవ్వలేదు.

గూఢచర్య చట్టం కింద చర్యలు

అమెరికాలో జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని అనధికారికంగా బయటపెట్టడంపై కఠిన చట్టాలున్నాయి. అందులో 'ఎస్పియోనేజ్ యాక్ట్' కీలకమైనది. ఈ చట్టం కింద రహస్య సమాచారాన్ని అక్రమంగా భద్రపరచడం, ఇతరులకు చేరవేయడం వంటి చర్యలపై కేసులు నమోదు చేయవచ్చు. ఈ నేపథ్యంలో సైనిక రహస్యాల లీకేజీపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్ గౌడ్





చేవెళ్ల, అక్టోబర్ 17, విజన్ పక్షం దినపత్రిక: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో కొలువుదీరిన దుర్గాభవానిని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, నాయకుడు శ్రీరామ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... జగన్మాత దుర్గాదేవి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని చాటుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల పీఏసీఎస్ (గ్రూజూ) చైర్మన్ భిక్షపతి, మాజీ సర్పంచ్ గణేష్, డైరెక్టర్ గణేష్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.





బడంగ్పేట్, అక్టోబర్ 17(విజన్ పక్షం): మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్ సర్కిల్‌లోని బడంగ్‌పేట్ డివిజన్ పరిధిలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం శ్రీ రామాంజనేయ భక్త సమాజం, జీవా యూత్ ఆధ్వర్యంలో అలాగే బడంగ్‌పేట్‌లోని వివిధ మండపాల్లో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవాల్లో మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ రామాంజనేయ భక్త సమాజం, జీవా యూత్ కమిటీ ప్రతినిధులు మరియు వివిధ మండపాల నిర్వాహకులు సబితా ఇంద్రారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా ఏడవ రోజు దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





బడంగ్పేట్,అక్టోబర్ 17(విజన్ పక్షం): జిహెచ్ఎంసి నాదర్‌గుల్ 57వ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ శ్రీ దుర్గామాత ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు సంపద, సౌభాగ్యం, ఐశ్వర్యాలకు ప్రతీక అయిన శ్రీ లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఈ మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో--ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడమే కాకుండా సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ కోలేం రాజవర్ధన్ రెడ్డి, కమిటీ సభ్యులు పుట్టగల అశోక్, రవీందర్, నరసింహ, పుట్టగల జగన్, పల్లె సాయికిరణ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత పూజా కార్యక్రమాలు





కుత్బుల్లాపూర్,అక్టోబర్16(విజన్ పక్షం దినపత్రిక): వెన్నెలగడ్డ పోచమ్మ-ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెన్నెల గడ్డలోని పోచమ్మ ఎల్లమ్మ గుడిలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు బచ్చ జ్ఞానేశ్వర్,నరసింహా, బాల మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్దిరాములు,పేట్ బషీరాబాద్ సీఐ శ్రీధర్ రెడ్డి,ఎస్సై మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత అమ్మవారికి పూజలు

హెచ్.ఎం.టి రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ,సతీష్, శ్రీనివాస్, ఉమాపతి లు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో అరుణారెడ్డి,అయోధ్యనగర్ అధ్యక్షులు జియల్(బాబీ) కాలనీ వాసులు,భక్తులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి యత్నం!

అర్ధరాత్రి వేళ దుండగుల బీభత్సం.. ఏటీఎం వైర్లు ధ్వంసం

బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు

మొయినాబాద్, అక్టోబర్ 17 (విజన్ పక్షం): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పట్టణంలో ఎస్‌బీఐ ఏటీఎంలో దొంగతనానికి గుర్తుతెలియని వ్యక్తులు యత్నించిన ఘటన కలకలం రేపింది. అక్టోబర్ 16వ తేదీ అర్ధరాత్రి 11:25 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. మొయినాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గాదీ×) ఏటీఎంలోకి చొరబడిన గుర్తుతెలియని దుండగులు నగదు చోరీ చేసేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఏటీఎంకు సంబంధించిన వైర్లను ధ్వంసం చేశారు.



బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదుతో దర్యాప్తు

ఈ ఘటనపై ఎస్‌బీఐ మొయినాబాద్ బ్రాంచ్ మేనేజర్ వి. శ్రీనివాసరావు అక్టోబర్ 17న మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏటీఎంలో చోరీకి యత్నించిన వ్యక్తులు ఎవరు? ఈ ఘటనలో ఎంతమంది పాల్గొన్నారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

సీసీటీవీ ఫుటేజీ కీలకం!

ఏటీఎం పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలు దర్యాప్తులో కీలకంగా మారే అవకాశం ఉంది. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

గమనిక: నిందితుల వివరాలు, నగదు చోరీ జరిగిందా లేదా, ఏటీఎంలో ఎంత మేరకు నష్టం వాటిల్లింది అనే విషయాలపై పోలీసుల దర్యాప్తు అనంతరం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

– విజన్ పక్షం । ప్రజల పక్షం.. నిజాల వెలుగులో!

ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి: సాధారణ పరిశీలకులు ఎస్. చిన్న రాముడు

పక్షపాతం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తత అవసరం

జిల్లా కలెక్టర్ ఉ జిల్లా ఎన్నికల అధికారి డా ఎన్ ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, **అక్టోబర్16(విజన్ పక్షం దినపత్రిక):** ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి"ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు ఎలాంటి పక్షపాతం చూపకుండా, పూర్తి పారదర్శకత, నిష్పాక్షికతతో పనిచేయాలి" అనిసాధారణ పరిశీలకులు ఎస్ చిన్న రాముడు తెలిపారు. శనివారం జంఝావతి సమావేశ మందిరంలో ఆర్వోలు, ఏఆర్వోలకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాధారణ పరిశీలకులు ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ ఎన్నికల సంఘం (జుజ×), రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే బుక్‌లెట్లు, మార్గదర్శకాలను అభ్యర్థులు, ప్రతిపాదకులు ప్రతి ఒక్కరూ పూర్తిగా చదువుకోవాలని, ఏ చిన్న సందేహం ఉన్నా రిటర్నింగ్ అధికారి లేదా సంబంధిత అధికారులను సంప్రదించి వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ పత్రంలో ప్రతిపాదకుల సంతకాలు, వారి వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ముందే పరిశీలించుకోవాలని, అలాగే నామినేషన్‌కు కావలసిన అన్ని రకాల సర్టిఫికెట్లు, చెక్‌లిస్ట్, అఫిడవిట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలియజేసారు. ప్రతి కార్యక్రమాన్ని నిర్ణీత సమయానికి, గడువులోపు పూర్తి చేయడం చాలా ముఖ్యం అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఉద్యోగీ పాటించాల్సిన కీలక సూచనలను జారీ చేశారు.

1. స్పష్టమైన ప్లానింగ్ మరియు పర్యవేక్షణ: ఏదైనా పనిని ప్రారంభించే ముందే పూర్తి స్థాయిలో స్పష్టత కలిగి ఉండటం అత్యంత ముఖ్యం. పనుల ప్రణాళిక (గ్రశ్రీఖఅఅఅవ్ర), సామాగ్రి (వీఖ్ఖవతీఱుశ్రీ), మరియు అమలు (జుఱవషఓఅశీఅ) ప్రక్రియలు సక్రమంగా జరగాలి. పనులను పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా లోపాలు (+ఱుజూం) ఉంటే వాటిని తక్షణమే గుర్తించి సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల ఉద్యోగులకు పూర్తి అవగాహన మరియు అధికారం ఉండాలని స్పష్టం చేశారు.

2. రాజకీయాలకు దూరంగా నిష్పాక్షికత: ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, తమ వ్యక్తిగత అభిప్రాయాలను లేదా ఆలోచనలను ఎక్కడా వ్యక్తపరచకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే అంశాలపై చర్చించడం ఉద్యోగ నియమావళికి విరుద్ధమని హెచ్చరించారు. కేటాయించిన సమయానికి విధులకు హాజరవుతూ, హ్యాండ్‌బుక్ లేదా డైరీని జాగ్రత్తగా చదువుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు.

3. క్రమశిక్షణారాహిత్యానికి తావులేదు -- సస్పెన్షన్ హెచ్చరిక

సిబ్బందిని సరిగ్గా సమన్వయం చేసుకుంటూ, సహాయ రిటర్నింగ్ అధికారి మరియు రిటర్నింగ్ అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. సిబ్బందికి కావలసిన సాంకేతిక సహాయం అందిస్తూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినా లేదా ఉన్నతాధికారుల మాట వినకపోయినా తక్షణమే రిటర్నింగ్ అధికారి మరియు సహాయ రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.

4. ఙుఎవీ నిర్వహణ మరియు సన్నాహాలు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఙుఎవీ)ల నిర్వహణ మరియు ప్రాసెస్ పై ప్రతి ఒక్కరూ సరైన ముందస్తు సన్నాహాలు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమయపాలన పాటించాలని, రోజువారీ చెక్‌లిస్ట్‌ను సిద్ధంగా ఉంచుకుని ప్రాక్టీస్ చేయడం ద్వారా పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా పూర్తి చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిష్పక్షపాత నిర్వహణలో పోలీసు అధికారుల పాత్ర కీలకం: ఎస్పీ ఎస్పీ మాధవ్ రాబోయే ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, సజావుగా మరియు నిష్పక్షపాతంగా జరిగేలా చూడటంలో పోలీసు అధికారుల పాత్ర ఎంతో కీలకమని ఎస్పీ ఎస్పీ మాధవ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరూ కోడ్ ఆఫ్ కండక్ట్ (ప్రవర్తనా నియమావళి) నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని, ఏ చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని ఆయన తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియలో సమాన అవకాశాలు కల్పించాలని, ఎక్కడైనా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ రోజులు మరియు కౌంటింగ్ సమయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎఫ్ఎస్‌టి (ఖీూ), ఎస్ఎస్‌టి (గూ) మరియు ఎంసిసి (వీజజ) టీమ్‌లన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది అందరికీ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ వైశాలి, పార్వతీపురం సబ్ కలెక్టర్ సచిన్ అర్చిత్ రహోర్, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత, జిల్లా పరిషత్ సిఈఓ, ఏఆర్వోలు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల సహకారంతోనే ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్









శ్రీకాకుళం, **అక్టోబర్16(విజన్ పక్షం దినపత్రిక):** జిల్లాలో జరగనున్న మున్సిపల్, పరిషత్, పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో "ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ప్రక్రియ" పై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు. అభ్యర్థులు సభలు, ర్యాలీల నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులపై రాతలు, ఫ్లెక్సీల ఏర్పాటు నిషిద్ధమని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా నగదు, మద్యం పంపిణీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పట్టణ స్థానిక సంస్థలు, జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం వేర్వేరు తేదీలను నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అక్టోబర్ 21న నామినేషన్ల ఉపసంహరణ, 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 19న వెలువడుతుందని, అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ, నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు ఉంటాయని వివరించారు. ఎన్నికల కోడ్ అమలును నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను రంగంలోకి దించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల్లో అన్ని వివరాలను సరిగ్గా పూరించాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల చివరి రోజు మినహా మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించబోమని స్పష్టం చేస్తూ, తిరస్కరణకు గురికాకుండా ఉండేందుకు ఒకరోజు ముందే హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి పరిశీలించుకోవాలని చెప్పారు. నామినేషన్ దాఖలు చేసేటప్పుడు ఆర్వో కార్యాలయానికి 100 మీటర్ల వెలుపలే వాహనాలను నిలిపివేయాలని, అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని అన్నారు. అభ్యర్థులందరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితికి లోబడే ఖర్చు చేయాలని, వ్యయ నిబంధనలు మించకూడదని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే ప్రాంతంలో రెండు వేర్వేరు పార్టీలు ప్రచారం చేయకుండా పోలీసు ముందస్తు అనుమతితో వేర్వేరు ప్రాంతాలలో నిర్వహించుకోవాలని సూచించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, జడ్పీ సీఈవో వెంకటరామన్, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప రాణితో పాటు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పీఎంజే బాబు (టీడీపీ), రౌతు శంకరరావు, ఐటీ కుమార్ (వైసీపీ), అర్జున్ కుమార్ (జనసేన), సురేష్ సింగ్ (బీజేపీ), కే.ఎల్.ఎస్. ఈశ్వరి (కాంగ్రెస్), లాసా సోమేశ్వరరావు (బీఎస్పీ), గోవర్ధనరావు (సీపీఎం), ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

35వ వార్డు టీడీపీ అభ్యర్థిగా పాములపాటి శివకుమారి నామినేషన్

గతంలో కౌన్సిలర్‌గా సేవలందించి వార్డు అభివృద్ధికి కృషి చేసిన పాములపాటి శివకుమారి



చిలకలూరిపేట **అక్టోబర్16(విజన్ పక్షం దినపత్రిక):** పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగుతోంది.ఇందులో భాగంగా 35వ వార్డు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభ్యర్థిగా పాములపాటి శివకుమారి నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమె సంబంధితఅధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఇదిలా ఉండగా,గతంలో కౌన్సిలర్‌గా విజయం సాధించిన పాములపాటి శివకుమారి తన వార్డులో ప్రత్యేక గుర్తింపుతెచ్చుకున్నారు.వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలపరిష్కారానికి కృషి చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేశారు.గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవంతో వార్డు ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తనదైన ముద్ర వేశారు.ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పాములపాటి శివకుమారి నామినేషన్ దాఖలు చేయడంతో 35వ వార్డులో ఎన్నికల సందడి నెలకొంది. వైఎస్ఆర్ కడప జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా డివిజన్ స్థాయి రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ గారు సూచించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు, వారి అనుచరులు పెద్ద సంఖ్యలో గుంపులుగా చేరకుండా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నిబంధనలు, నామినేషన్ కేంద్రాల వద్ద అమలు చేయాల్సిన ఆంక్షలపై ముందుగానే అవగాహన కల్పించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు!

సినీ పరిశ్రమలో అగ్ర హీరోలకు పారితోషికంతో పాటు లాభాల్లో వాటా ఇచ్చే సంప్రదాయం చాలా కాలంగా ఉంది. ఈ విధానం వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం తగ్గుతుందనే ఉద్దేశంతో మహేష్ బాబు వంటి స్టార్లు తమ సొంత బ్యానర్లను నిర్మాణ భాగస్వాములుగా చేర్చుకుంటున్నారు. టాలీవుడ్‌లో అల్లు అర్జున్, బాలీవుడ్‌లో ఖాన్ త్రయం వంటి వారు కూడా ఇదే బాటలో పయనిస్తూ నిర్మాతలకు ఊరటనిస్తున్నారు. అయితే ఒక స్టార్ హీరో స్థాయిలోనే ఇప్పుడు ఒక హీరోయిన్‌కు కూడా లాభాల్లో వాటా దక్కడం భారతీయ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారింది. 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూానజవతీఅంవఎవత్ నిర్మాత దిల్ రాజు తన తదుపరి భారీ ప్రాజెక్ట్ కోసం లేడీ సూపర్ స్టార్నయనతారతో ఇటువంటి ఒక అరుదైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సమాచారం. సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో నయన్ ట్రెండ్ సెట్ చేయబోతోంది. కేవలం పారితోషికం మాత్రమే కాకుండా.. సినిమా వచ్చే లాభాల్లో కూడా వాటా అందుకోనుంది. ఈ రకమైన బిజినెస్ డీల్ ఒక హీరోయిన్ కు దక్కడం భారతీయ సినిమాలో చాలా అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? నయనతార ఒక్కో సినిమాకి 5 నుంచి 10 కోట్లు అందుకుంటున్నారు. ఇప్పుడు ఆ నంబర్‌ను మరింత పెంచినట్లు తెలుస్తోంది. భారీ మొత్తాన్ని రెమ్యూనరేషన్ రూపంలో ఇచ్చి రిస్క్ తీసుకోవడం కంటే.. సినిమా బిజినెస్ .. లాభాల్లో వాటా ఇవ్వడమే మేలని నిర్మాత దిల్ రాజు భావించినట్లు తెలుస్తోంది. ఈ మోడల్ వల్ల అటు నటికీ గౌరవం ..ఇటు నిర్మాతకు కూడా ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. నయనతార వంటి అగ్ర నటి ఈ రేంజ్ డీల్ కుదుర్చుకోవడం ఇప్పుడు ఇతర హీరోయిన్లకు కూడా స్ఫూర్తినిస్తోంది. భవిష్యత్తులో భారీ పారితోషికాలు డిమాండ్ చేసే సమంత, దీపికా పదుకొనే, ఆలియా భట్ వంటి స్టార్ హీరోయిన్లు కూడా ఇదే ప్రాతిపదికన సినిమాలకు సంతకాలు చేసే అవకాశం ఉంది. అయితే ఇటువంటి ఒప్పందాలు అందరు హీరోయిన్లకూ వర్తించవు. తలైవి రేంజు ఇమేజ్ ఉంటేనే ఇది సాధ్యమవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ూశ్రీంశీ =ఘఎ – బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! ఏది ఏమైనా.. నయనతార క్రేజ్ ఇప్పుడు ఒక అగ్ర హీరో స్థాయికి చేరుకుందని ఈ డీల్ స్పష్టం చేస్తోంది. ఒక పక్క సల్మాన్ ఖాన్ లాంటి స్టార్..మరోపక్క దిల్ రాజు వంటి సక్సెస్ ఫుల్ నిర్మాతతో కలిసి నయన్ చేస్తున్న ఈ ప్రయోగం సక్సెస్ అయితే హీరోయిన్ల పారితోషికాల విషయంలో ఒక కొత్త శకం మొదలవుతుంది. సినిమా రిజల్ట్‌ను బట్టి తన ఆదాయం ఉండేలా ప్లాన్ చేసుకున్న నయన్ అడుగులు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఒక హీరోయిన్ కి లాభాల్లో వాటా ఇవ్వాలనే నిర్మాత ఆలోచన చాలా ఆదర్శవంతమైనది అని కూడా ప్రశంసలు కురుస్తున్నాయి.



23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్!

మెగా-అల్లు ట్యాగ్ తో వెండి తెరకు పరిచయమైన అల్లు అర్జున్ చిత్ర పరిశ్రమలో ఎలా ఎదిగాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎంత బ్యాక్ గ్రౌండ్ ఉన్నా? ట్యాలెంట్ లేనిది పైకి రాలేదు. బ్యాకప్ అన్నది ఎంట్రీ కార్డుగా వినియోగించుకుని కష్టపడి పైకొచ్చిన నటుడు బన్నీ. నేడు బన్నీ గ్లోబల్ స్థాయిలో ఐకాన్ స్టార్ గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. సరిగ్గా 2003 మార్చి 28న గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయమైన బన్నీ 2026 మార్చి 28 నాటికి విజయ వంతంగా 23 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో బన్నీ కేవలం నటుడిగానే కాదు. తనదైన స్టైల్, డ్యాన్స్ , మేనరిజమ్స్‌తో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేశారు. ూశ్రీంశీ =ఘఎ – హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! ూానజవతీఅంవఎవత్ ఆరంభంలో విమర్శలు ఎదురైనప్పటికీ సుకుమార్ దర్శకత్వంలో రిలీజ్ అయిన ఆర్య చిత్రంతో అల్లు అర్జున్ కెరీర్ మలుపు తిరిగింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం బన్నీని యూత్ ఐకాన్‌గా మార్చేసింది. అక్కడి నుండి బన్నీ దేశముదురు, పరుగు వంటి చిత్రాలతో మాస్ , క్లాస్ ఆడియన్స్‌కు దగ్గరయ్యారు. ముఖ్యంగా డ్యాన్స్‌లో ఆయన చేసే ప్రయోగాలు తెలుగు సినిమా స్థాయిని పెంచాయి అనడంలో అతిశయోక్తి లేదు.ప్రతి సినిమాకు తనను తాను మలుచుకోవడం బన్నీ ప్రత్యేకత. వేదం-లో కేబుల్ రాజుగా,-రుద్రమదేవిలిలో గోన గన్నారెడ్డిగా బన్నీ నటనలో వైవిధ్యంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? స్టైలిష్ స్టార్ నుండి -ఐకాన్ స్టార్-గా మారే క్రమంలో ఆయన ఎంచుకున్న కథలు, పాత్రలు ఆయనలోని పరిణతిని చాటి చెప్పాయి. -రేసు గుర్రం, సరైనోడు, అల వైకుంఠపురములో వంటి బ్లాక్‌బస్టర్లు బన్నీని టాలీవుడ్ టాప్ లీగ్‌లో నిలబెట్టాయి. అల్లు అర్జున్ కెరీర్‌లో పుష్ప: ది రైజ్ ఒక మైలురాయి. ఈ చిత్రంతో ఆయన క్రేజ్ దేశ సరిహద్దులు దాటింది. తగ్గేదే లే అనే డైలాగ్ గ్లోబల్ సెన్సేషన్‌గా మారింది. ఉత్తమ నటుడిగా పుష్పరాజ్ పాత్రతో జాతీయ అవార్డు అందుకున్న మొదటి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించాడు. తెలుగు సినిమా కీర్తిని దశదిశలా వ్యాపింపజేశాడు. బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! పుష్ప 2: ది రూల్ కూడా రికార్డుల వేటను కొనసాగిస్తూ ఆయన బాక్సాఫీస్ స్టామినాను మరోసారి నిరూపించింది. ఆ చిత్రం ఏకంగా 1800 కోట్ల వసూళ్లను సాధించి రికార్డు పరంగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెండవ చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం బన్నీ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో గ్లోబల్ స్థాయిలో ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే గనుక బన్నీ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ రీచ్ అవుతుంది. బన్నీ తదుపరి చిత్రాల ప్రణాళిక కూడా అంతే స్ట్రాంగ్ ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న 23 చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. ూశ్రీంశీ =ఘఎ – ధురంధర్ 2: నిజమైన రికార్డులేనా? మ్యానిపులేషనా? అలాగే సందీప్ రెడ్డి వంగా, ఆదిత్యధర్ వంటి సంచలన దర్శకుల్ని లైన్ లో పెడుతున్నాడు. అలాగేసుకుమార్ తో -పుష్ప 3: ది రాంపేజ్ కోసం రెడీ అవుతున్నాడు. ఈ చిత్రాన్ని 2029లో పట్టాలెక్కించాలన్నది ప్లాన్ .23 ఏళ్ల ఈ సుదీర్ఘ ప్రయాణంలో బన్నీ సాధించిన విజయాలు కేవలం ఆరంభం మాత్రమే. నటుడిగా ప్రపంచ సినిమాను శాసించే స్థాయికి చేరుకోవాలన్నది బన్నీ లక్ష్యం. ఆ సాధన దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాడు.నటుడిగానే కాదు బన్నీ వ్యక్తిత్వం కూడా ఎంతోమందికి ఆదర్శం. క్రమశిక్షణ, కఠిన శ్రమ , అభిమానుల్లో ఆయనకు ఉన్న గౌరవం ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో ఒకరిగా రికార్డు ఉంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ లోనూ బన్నీ అగ్రగామిగా కొనసాగుతున్నాడు.



నాన్న కల కోస్సం హీరోయిన్

సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు డాక్టర్లో? ఇంజనీర్లో? కావాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. ముఖ్యంగా సినిమా రంగుల ప్రపంచం అంటే ఒక రకమైన భయం, అభద్రతా భావం ఉండటం సహజం. కానీ నటి మాళవిక నాయర్ విషయంలో కథ పూర్తిగా భిన్నం. తన తండ్రి కన్న కలనే తన శ్వాసగా మార్చుకుని నేడు టాలీ వుడ్‌లో ప్రతిభావంతమైన నటిగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమా నేపథ్యం లేకపోయినప్పటికీ మాళవిక తండ్రికి వెండితెరపై మెరవాలనే బలమైన కోరిక ఉండేది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన నటుడు కాలేకపోయారు. 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూానజవతీఅంవఎవత్ అయితే తనలో మిగిలిపోయిన ఆ అసంతృప్తిని తన కుమార్తె విజయంలో వెతుక్కున్నారు. తండ్రి ఆశయాన్ని కుమార్తెపై బలవంతంగా రుద్దకుండా ఆమెలోని నటన పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఆమెను ప్రోత్సహించి సరైన మార్గంలో నడిపించారు. చాలామంది తల్లిదండ్రులు సినిమా అంటే వద్దు అని వారించే ఈ రోజుల్లో, మాళవిక తండ్రి ఆమెకు వెన్నుముకగా నిలిచారు. కేరళకు చెందిన బ్యూటీ తెలుగులో -ఎవడే సుబ్రహ్మణ్యం-, -కల్యాణ వైభోగమే- విజేత సహా దాదాపు పది సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి గర్వపడేలా కెరీర్‌ను నిర్మించుకుంటుంది. ూశ్రీంశీ =ఘఎ – హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. బయటి వ్యక్తులకు సినిమా గ్లామర్ కనిపిస్తుంది కానీ దాని వెనుక ఉండే శ్రమ, ఒత్తిడి మాళవిక తండ్రికి తెలుసు. అందుకే ఆమె చదువును దెబ్బతినయకుండా సినిమా రంగంలో మెళ కువలు నేర్చుకునేలా ఆయన జాగ్రత్త పడ్డారు. తన తండ్రి తనపై ఉంచిన నమ్మకమే తనను ఈ స్థాయికి చేర్చిందని మాళవిక పలు ఇంటర్వ్యూల్లో ఎమోషనల్‌గా చెప్పుకొచ్చారు. అలాగే అమ్మడు చదవుల్లోనూ మంచి బ్రిలియంట్. పుస్తకాల పురుగు. తనకంటూ ప్రత్యేకమైన లైబ్రరీ కూడా ఉంది. చదవడం కోసమే గంటల పాటు సమయాన్ని కేటాయిస్తుంది. ూశ్రీంశీ =ఘఎ – శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? ఎవరికైనా చదవమంటే బోర్ కొడుతుంది. కానీ మాళవికను చదవుకోమంటే? ఆ చదువుకే చిరాకు పుట్టించేలా చదువుతుతుందిట. నేటి తరానికి మాళవిక నాయర్ ప్రయాణం చక్కని ఉదాహరణ. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పిల్లల కృషి తోడైతే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆమె నిరూపించారు. తన తండ్రి కన్న కలని సాకారం చేయడమే కాకుండా తనదైన సహజ సిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లోస్థానాన్ని పదిలం చేసుకుంటుంది. త్వరలో -బైకర్- సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో అమ్మడు శర్వానంద్ కు జోడీగా నటించింది. ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. అలాగే పాన్ ఇండియా లో రిలీజ్ అయిన -కల్కి 2898-లో కూడా మాళవిక నటించింది. -కల్కి 2- లో కూడా మాళవిక పాత్ర ఉంటుందని నమ్ముతుంది. ఎందుకంటే తనలో ట్యాలెంట్ గుర్తించి తొలుత అవకాశం ఇచ్చింది నాగ్ అశ్విన్. అప్పటి నుంచి నాగీ తన ప్రతీ సినిమాలోనూ భాగం చేస్తున్నారు.


సమ్మర్ 2026 రిలీజ్ క్యాలెండర్ మార్పులు!

వరుసగా రిలీజ్ అవుతోన్న చిత్రాలు ఓవైపు అయితే? షూటింగ్ పనుల్లో జాప్యం, ఇతర కారణాల వల్ల పలు అగ్ర హీరోల చిత్రాల విడుదల తేదీలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి.



2026 వేసవి టాలీవుడ్‌కు కీలకంగా మారింది. వరుసగా రిలీజ్ అవుతోన్న చిత్రాలు ఓవైపు అయితే? షూటింగ్ పనుల్లో జాప్యం, ఇతర కారణాల వల్ల పలు అగ్ర హీరోల చిత్రాల విడుదల తేదీలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్పులు ప్రేక్షకుల ఆసక్తిని పెంచడమే కాదు. బాక్సాఫీస్ వద్ద నెలకొనే పోటీని కూడా ప్రభావితం చేస్తున్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న భారీ చిత్రం -పెద్ది- విడుదల తేదీ మారిన సంగతి తెలిసిందే. తొలుత మార్చి 27న భారీ ఎత్తున విడుదల కావాల్సిన చిత్రమిది. కానీ ఇప్పుడీ చిత్రం ఏప్రిల్ 30కి వాయిదా పడింది. ూశ్రీంశీ =ఘఎ – 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూానజవతీఅంవఎవత్ ఆ తేదీనా రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందిగ్ధత ఉంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉండటంతో, నిర్మాతలు విడుదల తేదీని ఎంచుకోవడంలో గందరగోళానికి గురవుతున్నారు. అలాగే నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న -ది పారడైస్- కూడా రిలీజ్ రేసులో వెనక్కి తగ్గింది. తొలుత మార్చిలో విడుదల కావాల్సిన యాక్షన్ థ్రిల్లర్ ని ఆగస్టు 21 వాయిదా వేసారు. ప్రేక్షకులకు నాణ్యమైన సినిమాను అందించాలన్న ఉద్దేశంతోనే ఎక్కడా రాజీ పడకుండా పని చేస్తున్నారు. కన్నడ స్టార్ యష్ కథానాయకుడిగా నటిస్తోన్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ -టాక్సిక్' కూడా సమ్మర్ చివరికి వెళ్లింది. ూశ్రీంశీ =ఘఎ – హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! అంతర్జాతీయంగా తలెత్తిన అనివార్య పరిస్థితుల నేపథ్యంలో మార్చిలో రిలీజ్ అవ్వాల్సిన చిత్రాన్ని జూన్ 4కి వాయిదా వేసారు. ఈ సినిమా గ్లోబల్ రిలీజ్ కోసం మేకర్స్ ప్లాన్ చేస్తుండటంతో విడుదల తేదీ వాయిదా పడటం అనివార్యమైంది. అలాగే మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న భారీ సోషియో-ఫాంటసీ చిత్రం -విశ్వంభర- విషయంలో కూడా ఇలాంటి మార్పులే కనిపిస్తున్నాయి. తొలుత వేసవిలో విడుదల కావాల్సిన చిత్రం జూలై నెలలో విడుదల కావడానికి సిద్ధమవుతోంది. భారీ వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతుండటంతో సినిమాను మరింత మెరుగ్గా అందిం చేందుకు నిర్మాతలు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా జూలై లో రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ూశ్రీంశీ =ఘఎ – శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? ఈ విడుదల తేదీల మార్పులు పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీని పెంచుతున్నాయి. ఒక సినిమాతో మరొకటి పోటీ పడకుండా బాక్సాఫీస్ వద్ద ప్రతి సినిమాకు తగినంత గ్యాప్ ఉండేలా చూసుకోవడం నిర్మాతల వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా చేయడం వల్ల థియేటర్లలో ప్రేక్షకులు వరుసగా సినిమాలను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మొత్తానికి 2026 సమ్మర్ బాక్సాఫీస్ ఒక క్రమ పద్ధతిలో సాగేలా కనిపిస్తోంది. ఈ గ్యాప్ లో చాలా చిన్న సినిమాలు రిలీజ్ కానున్నాయి. వాటిని తక్కువగా అంచనా వేయడానికి లేదు. కంటెంట్ ఉంటే కటౌట్ తో పని లేకుండా ఆదరణకు నోచుకుంటున్నాయి.

శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం -పెద్ది- కోసం సిద్ధం చేసిన -బీస్ట్ లుక్- ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఒక గ్రామీణ క్రికెటర్ గా టీజర్, పోస్టర్లలో కనిపించిన చరణ్ పహిల్వాన్ గా మారడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇటీవల బర్త్ డే సందర్భంగా విడుదలైన కొత్త టీజర్ లో పెద్ది బీస్ట్ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. కుస్తీలు పడుతూ, మట్టి అఖారాలో పహిల్వాన్‌గా చెలరేగిపోయే ఈ రఫ్ అండ్ టఫ్ లుక్ సాధించడం అంత సులభం కాదు. దీనికోసం చరణ్ గత ఎనిమిది నెలలుగా ప్రతిరోజూ తెల్లవారుజామున 5:30 గంటలకే నిద్రలేచి.. అత్యంత కఠినమైన శిక్షణతో పాటు అపారమైన క్రమశిక్షణను అనుసరించారని తెలిసింది. 5 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! చరణ్ ఈ అద్భుతమైన శరీరాకృతిని కేవలం శాఖాహారం తోనే సాధించాడనేది మరో సెన్సేషన్. ఇటీవలి కాలంలో అతడు ఏ వేదికపై చూసినా అయ్యప్ప స్వామి మాల ధరించి కనిపించారు. అంటే దీక్షలో ఉండి శాఖాహారం తీసుకుంటూనే ఇది సాధించారన్నమాట. ఇది నిజంగా ఆశ్చర్యకరమైన ఫలితం. అలాగే ఈ వ్యాయామంలో -గద-ను ఎక్కువగా ఉపయోగించారని తెలిసింది. ఈ గదను ముగ్దార్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక బరువైన చెక్క. టీజర్ లో చూపించినట్టు గదను తిప్పుతూ అతడు పోరాట సన్నివేశంలో కనిపిస్తారని అర్థమవుతోంది. ూశ్రీంశీ =ఘఎ – హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! సాధారణంగా భారీ కండలు పెంచాలంటే మాంసాహారం తప్పనిసరి అనే అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. కానీ చరణ్ కేవలం శాఖాహారంతోనే ఈ స్థాయి ఫిజిక్ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. రసాయనాలతో కలుషితమైన పౌల్ట్రీ ఫుడ్ లేదా రసాయన మాంసాహారం వంటి విషాన్ని పక్కన పెట్టి.. ప్రకృతి సిద్ధమైన కాయగూరలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలతోనే ఇదంతా సాధ్యమని నిరూపించారు. ఆరోగ్యకరమైన భోజనంతో కూడా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో బాడీని బిల్డ్ చేయవచ్చని చరణ్ చాటిచెప్పారు. బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! చాలా మంది స్టార్లు వెజిటేరియన్లు: గతంలో బాలీవుడ్ స్టార్లు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, వివేక్ ఒబెరాయ్ వంటి వారు కూడా శాఖాహారులుగా ఉంటూనే తమ కండలను పెంచి ఫిట్ నెస్ పై అవగాహన కల్పించారు. ఇప్పుడు చరణ్ కూడా అదే బాటలో పయనిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. హార్మోన్ ఇంజెక్షన్ లతో నిండిన మాంసాహారం కంటే, స్వచ్ఛమైన శాఖాహారం ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తుందని నిరూపణ అవుతోంది. క్రమశిక్షణ కలిగిన జీవనశైలి ఉంటే ఏదైనా సాధ్యమని చరణ్ -పెద్ది- లుక్ ద్వారా స్పష్టమవుతోంది. సినిమాలో చరణ్ పాత్ర తొలుత క్రికెట్ నేపథ్యంతో పరిచయమైనా.. తాజా దృశ్యాలు ఆయన కుస్తీ పడుతున్న శిక్షణను వెల్లడిస్తున్నాయి. ఏప్రిల్ 30న పెద్ది విడుదల కానుంది. ఇప్పటికే ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు ప్రపంచవ్యాప్తంగా చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. చరణ్ పడ్డ కష్టం తెరపై ప్రతిఫలిస్తోంది. గత ఫెయిల్యూర్ నుంచి బయటపడేంతగా బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయాన్ని నమోదు చేస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.